


బోనాలతో బారులు తీరిన భక్తులు

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి





# శరణు.. శరణు..

## బోనమెత్తిన కొమురవెల్లి... పట్నంవారం భక్తజనసంద్రం

- బోనాలు, పట్నాలతో దండిగా మొక్కులు
- డప్పుల దరువు నడుమ శివసత్తుల సిగాలు, పోతరాజుల విన్యాసాలు..
- మల్లన్న నామస్మరణతో పులకించిన భక్తులు

చేర్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కోరమీసాల మల్లికార్జున స్వామికి కొమురవెల్లి బోనమెత్తింది. శివసత్తుల పూనకాలు, డిల్లెం, కల్లెం చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, ఒగ్గుల పూజలు, జగ్గుల మోతలు, డప్పుచప్పుళ్ల దరువులతో మల్లన్న ఆలయ పరిసరాలు హోరెత్తాయి. జయహో కొమురవెల్లి మల్లన్న...శరణు..శరణు..అన్న జయజయధ్వానాలు మార్మోగాయి. కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్నంవారాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌కు చెందిన వేలాది మంది భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లన్న నామస్మరణతో విజయా ఛలగుట్టలు మార్మోగాయి. శనివారం



వీరంగం చేస్తున్న పోతరాజులు



ఆలయ రాజగోపుర ప్రాంగణంలో భక్తజనసందోహం



సాయంత్రం ధూళిదర్శనం చేసుకున్న భక్తులు ఆదివారం తెల్లవారుజామున మల్లన్న ఆలయ ప్రాంగణంలోని కోనేరులో పుణ్యస్నానమాచరించారు. మొక్కుబడులుగా తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తిప్రపత్తులతో బోనాలు తయారుచేసి నైవేద్యాన్ని నివేదించారు. బసచేసిన, ఆలయ గంగిరేగుచెట్టు ప్రాంతంలో, ముఖమండపంలో మల్లన్నకు చిలుకపట్నం, నజరు, ముఖమండప పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని చీర, సారెలతో ఒడిబియ్యాలు పోశారు. తమ కోర్కెలు నెరవేర్చమని ముడుపులు కట్టారు. సంతానం కలిగించాలంటూ మహిళలు వల్లుబండ వద్ద వరంపట్టారు.

### ఎల్లమ్మకు బోనాలు

మల్లన్న దర్శనానంతరం స్వామివారి సహోదరి అయిన ఎల్లమ్మ దేవతకు బోనాలు నివేదించారు. డప్పుచప్పుళ్ల నడుమ సిగాలతో శివమెత్తుతూ ఎల్లమ్మతల్లి నామస్మరణతో గుట్టపైకి ఎక్కి అమ్మవారికి బోనాలు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు.. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ఎల్లమ్మ గుట్ట ప్రధానద్వారం నుంచి ఆలయం వరకు భక్తులు బారులు తీరారు.

### క్యూలైన్లలో పడిగాపులు

వేలాదిమంది భక్తులు హాజరైన నేపథ్యంలో క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. గంటల తరబడిగా క్యూలైన్లలో పడిగాపులు కాశారు. స్వామివారి దర్శనానికి సుమారు 3గంటల సమయం పట్టడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఉచిత, శీఘ్ర, వీఐపీ దర్శన క్యూలైన్లలో భక్తులు

మిగతా 7వ పేజీలో...

## అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు

- 'రేషన్ కార్డుల గందరగోళం'పై స్పందించిన కలెక్టర్
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

సిద్దిపేట కలెక్టరేట్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నిర్వహించిన కులగణన ఆధారంగా రూపొందించిన 18,233 మంది రేషన్ కార్డుల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపారు. అర్హులైన వారి జాబితాలో పేర్లు లేకపోవడంతో ఆశావహుల్లో ఆందోళన నెలకొన్నది. దీంతో "రేషన్ కార్డులపై గందరగోళం" అంటూ.. 'ఆంధ్రజ్యోతి' ఆదివారం కథనం ప్రచురించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పందించారు. ప్రజల ఆకాంక్షలు, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు సర్కారు శ్రీకారం చుట్టిందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికీ రేషన్‌కార్డులు అందజేస్తామని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న కార్డులు ఎప్పటిలాగే కొనసాగుతాయన్నారు. జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపారని, ధ్రువీకరణ తర్వాత అర్హులైన సభ్యులందరికీ కొత్తరేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 34,323 దరఖాస్తులు పరిశీలన చేసి అర్హులైన సభ్యులందరికీ కొత్తరేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్ కోసం గ్రామ, వార్డు సభ సమావేశాల్లో ఈనెల 21నుంచి 24 వరకు తాజా దరఖాస్తులను సమర్పించవచ్చని, కొత్త దరఖాస్తులు వార్డు సభల్లో ఊరు, ఇతర కుటుంబ సభ్యుల పేరు, ఇతర కుటుంబ సభ్యుల ఆధార్ నంబర్లు, కులం, మొబైల్ నంబర్, చిరునామాతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గ్రామసభల తర్వాత ఎవరైనా మిగిలిపోయినా ప్రజాపాలన సేవ కేంద్రాల లో దరఖాస్తులను సమర్పించాలని, రేషన్ కార్డుల జారీ నిరంతరం సాగే ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.

### నేటి 'ప్రజావాణి' రద్దు

అధికారులు, సిబ్బంది రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, తదితర కార్యక్రమాల సర్వే నిర్వహణలో ఉన్నందున నేడు కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ మనుచౌదరి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్‌కు ప్రజలు ఎవరూ రావొద్దని ఆయన సూచించారు.

## ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం

- రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు : చాడ వెంకటరెడ్డి
- సిద్దిపేటలో భారీ ర్యాలీ..

సిద్దిపేట అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేటలో ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ర్యాలీలో భాగంగా ఎర్రచొక్కాలు ధరించి, ఎర్ర జెండాలను చేతబూని కవాతు నిర్వహించారు. పార్టీ నినాదాలు, డప్పుచప్పుళ్లతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రజా సమస్యల పైన రైతాంగ సమస్యల పైన నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాటి నుంచి నేటి వరకు పార్టీ అభివృద్ధి కోసం పార్టీ ప్రయోజనాల కోసం పనిచేసిన కార్యకర్తలను వారి సేవలను గుర్తుచేశారు. కూడు, గూడు, నీడ కోసం పేద ప్రజల పక్షాన నిలిచి సీపీఐ పార్టీ నిరంతర పోరాటాలు చేసిందన్నారు. అధికారం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. పార్టీలో పనిచేసిన సీనియర్ కార్యకర్తలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి, శంకర్, జనార్ధన్, బన్సీలాల్, అశోక్, పాల్గొన్నారు.




సిద్దిపేట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

### మూడుసార్లే ఎంఎంటీఎస్ కూత


- ఏ వేళ వస్తుందో స్థానికులకు కూడా తెలియని పరిస్థితి
- అందుబాటులోకి రాని పూర్తిస్థాయి సేవలు



7

### సిలిండర్ పేలి దివ్యాంగురాలి మృతి

- గ్యాస్ లీకేజీని గమనించక దీపం వెలిగిస్తుండగా పేలుడు
- సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల పరిధిలో ఘటన



7

### పట్టపగలే విద్యుత్ వెలుగులు...

- పలు గ్రామాల్లో రాత్రింబవళ్లు వెలుగుతున్న వీధిలైట్లు
- వృథాగా వందలాది యూనిట్ల విద్యుత్



8

## 'పది' ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ఉండాలి

- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేటకల్చరల్/సిద్దిపేటటౌన్, జనవరి19 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లుగా పదోతరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మంచి ఉత్తీర్ణతశాతం సాధిస్తుందని, అదే పంథాతో ముందుకెళ్లి ఈ సంవత్సరం కూడా జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం విద్యాశాఖ అధికారులతో పదోతరగతి ఫలితాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లా గౌరవాన్ని పదిలంగా ఉంచాలని, అందుకోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ ఏడాది కూడా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో నియోజకవర్గంలోని విద్యార్థులకు మాత్రమే స్నాక్స్ అందించామని, ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు అల్పాహారం అందించాలనుకుంటున్నట్లు చెప్పారు.

### ఆసుపత్రిని అందుబాటులోకి తేవాలి

సిద్దిపేట ప్రాంత ప్రజల మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సిద్దిపేటలో వెయ్యి పడకల ఆసుపత్రి నిర్మించామని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పనులు చివరి దశలో ఉన్నాయని, ఈ ప్రభుత్వం వచ్చాక పనులు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్ఎండీసీ పెం డింగ్ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. రూ.170 కోట్ల పనులు పూర్తి కాగా మరో రూ.40 కోట్ల మిగిలిపోయాయన్నారు. వెంటనే పెండింగ్ పనులు పూర్తిచేసి ప్రజలకు వినియోగంలోకి తేవాలని చెప్పారు. అదేవిధంగా రూ.40 కోట్లతో సిద్దిపేటలో నర్సింగ్ కళాశాలను మంజూరు చేసుకున్నామని, పనులు మధ్యలోనే ఆగిపోయాయని, పనుల జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో వేగం పెంచి వచ్చే విద్యాసంవత్సరం వరకు కళాశాలను అందుబాటులోకి తేవాలని కోరారు. సిద్దిపేటలో గత ప్రభుత్వంలో టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ భవనాలు పనుల జాప్యంపై ఆరా తీశారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

### ఆయిల్‌పామ్ రైతులకు డబ్బు చెల్లించాలి

సిద్దిపేట నియోజకవర్గంలోని ఈజీఎస్ పనులపై హరీశ్‌రావు సమీక్ష నిర్వహించారు. ఈజీఎస్‌లో మంజూరైన సీసీరోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, సామాజిక భవనాలు పనులు ప్రారంభం కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిల్‌పామ్ రైతులకు వచ్చే డబ్బును పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ఇవ్వాలని కోరారు. నర్సరీల నిర్వహణ, పల్లె ప్రకృతి నిర్వాహణ లోపించడంపైనా ఆయన సీరియస్ అయ్యారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- 10 ఎకరాల్లో గోశాల నిర్మాణానికి కృషి
- మహాసముద్రం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట/హుస్నాబాద్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో వెనుకబడిన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో, తండాల్లో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహిళలకు మంత్రికి ఘనస్వాగతం పలికారు. తండాలను పంచాయతీలుగా అభివృద్ధి చేస్తామని, తండాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



అక్కన్నపేట మండలంలో పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

### రాజకీయ రంగంలోనూ రాణించాలి


వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతూనే రాజకీయ రంగంలోనూ ఆర్యవైశ్యులు రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి వస్తే వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఆర్య వైశ్యులకు ఇప్పటికే కొత్తకొండ, సుందరగిరి దేవస్థాన కమిటీ చైర్మన్లతో పాటు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గం, సుందరగిరి దేవస్థాన కమిటీల్లో డైరెక్టర్ పదవులు ఇచ్చామన్నారు. హుస్నాబాద్‌లో ఆర్యవైశ్య భవనం, కల్యాణ మండపం కోసం రూ.45 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. ఇందులో ఏసీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అక్కన్నపేట మండలంలో 10 ఎకరాల్లో గోశాల నిర్మాణం కోసం స్థలం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక తయారైందన్నారు. అనంతరం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో వాటర్ ట్యాంకు పనులను ప్రారంభించారు. కూచనపల్లి నుంచి మాలపల్లి వరకు రూ. 2కోట్ల రోడ్డు నిర్మాణం పనులకు, కమ్యూనిటీ నిర్మాణం పనులకు, హుస్నాబాద్ నుంచి పొట్లపల్లి, పందిల్ల వరకు రూ.3.95 కోట్ల రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మాలపల్లిలో ఓపెన్ జిమ్ ప్రారంభించి, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.

### మహాసముద్రం, సర్వాయిపాపన్న గుట్టల అభివృద్ధి

కరీంనగర్ కాశ్మీర్‌గడ్డ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాసముద్రం ప్రాంతంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. మహాసముద్రం, సర్వాయిపాన్న గుట్టల అభివృద్ధి చేసి పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధి రూ. 10 కోట్లతో ప్రణాళికలను రూపొందించి ప్రభుత్వానికి అందజేశామన్నారు. కరీంనగర్ నుంచి కొత్తపల్లి, హుస్నాబాద్ వరకు రూ.67కోట్లతో నాలుగులేన్ల రోడ్డు త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఇక్కడి గుట్టలను ట్రెక్కింగ్ చేయడానికి ప్రత్యేక ప్లాన్ ద్వారా పనులు చేపట్టనున్నామని మంత్రి చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తనుకు అంజనేయులు, యువజన జిల్లా నగేష్, శివకుమార్, కార్యదర్శి తెరాల మారుతి, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో ఆర్యవైశ్య జిల్లా మహాసభలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం



### ఘనపురానికి జలకళ

ఏడుపాయల వనదుర్గామాత అలయ సమీపంలోని వనదుర్గా ప్రాజెక్టు (ఘనపురం ఆనకట్ట) జలకళను సంతరించుకుంది. యాసంగి సాగు కోసం ఈ నెల 15న సింగూరు ప్రాజెక్టు నుంచి 350 ఎంసీఎఫ్‌టీల నీటిని దిగువకు విడుదల చేయగా ఆదివారం ప్రాజెక్టుకు చేరింది. మహబూబ్ నహర్, ఫతేనహర్ కాల్వల ద్వారా అయకట్టుకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

పాపన్నపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి)

## రూ. 100 కోట్లతో టూరిజం స్పాట్‌గా సింగూరు

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

జోగిపేట/పుల్కల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రూ. 100 కోట్లతో... నియోజకవర్గంలోని సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆయన ఆదివారం జోగిపేటల సింగూరు గురుకుల పాఠశాలలు, బస్వాపూర్ ఆదర్శ పాఠశాల, పుల్‌కల్ కస్తూర్బా బాలిక పాఠశాలలో నిర్మాణ పనులను, ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం, సింగూరు కాల్వల కాంక్రీట్ లైనింగ్ పనుల ప్రారంభోత్సవం కోసం నిర్దేశించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం పాఠశాలల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించినా, ఆలస్యం జరిగినా సహించేది లేదని కంట్రాక్టర్లను హెచ్చరించారు. రాబోయే 8 నెలల్లో అందోలు నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. గతంలో సింగూరు ప్రాజెక్టును పలు విధాలుగా అభివృద్ధి చేశానని, ప్రస్తుతం రూ. 100 కోట్లతో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే పనులను చేపడతామని చెప్పారు. సింగూరు కాల్వలకు చేపట్టనున్న కాంక్రీట్ లైనింగ్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలియజేశారు. మంత్రి వెంట రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్‌రెడ్డి, ఆర్డీవో పాండు, కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, దుర్గారెడ్డి, హన్మాండ్లు, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## SANKRANTI BLOCKBUSTER
**విజయవంతమైన 2వ వారం**




**సుదర్శన్** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

**భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి**
**కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్**

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి |
| గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్ |
| ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | మూవీటైమ్ - అమీర్‌పేట |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్ |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్ |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్ |
| మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ |
| సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| టి.ఎన్.ఆర్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | |

## BLOCKBUSTER HUNTING
**విజయవంతమైన 2వ వారం**




**దేవి** 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

**విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి**
**మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్**

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి |
| గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్ |
| ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | మూవీటైమ్ - అమీర్‌పేట |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్ |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్ |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్ |
| మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ |
| సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| టి.ఎన్.ఆర్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | |

## BLOCKBUSTER PONGALUU
**నేడే చూడండి**




**సంధ్య** 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

**SVC యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్**
Dolby atmos 4k laser projection with Luxary Seats
**మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి**
**అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి**
**రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్**
**రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్**

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి |
| గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్ |
| ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | మూవీటైమ్ - అమీర్‌పేట |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్ |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్ |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్ |
| మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ |
| సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| టి.ఎన్.ఆర్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | |

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

గజ్వేల్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన సంఘటన మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లెపు సుధాకర్(29), భార్య భానుప్రియ, కొడుకు, కూతురు ఉన్నారు. ఈనెల 16న తన పొలం వద్ద సుదాకర్ పడి ఉన్నట్లు గుర్తించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు ఆర్‌వీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.

**ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల**




| | | |
|---|---|---|
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | స్కైమాల్ - సనత్‌నగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీటౌన్ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | సినీమార్ట్ - ఆర్.సి.పురం | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ | | |

**ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల**




లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | స్కైమాల్ - సనత్‌నగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీటౌన్ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | సినీమార్ట్ - ఆర్.సి.పురం | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | | |

**ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల**




**లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్**

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినీటౌన్ - మియాపూర్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| ఐకాన్ - హైటెక్‌సిటీ | సినీమార్ట్ - ఆర్.సి.పురం | స్కైమాల్ - సనత్‌నగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| ఎం.పి మాల్ - కాచిగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | | |

| | | |
|---|---|---|
| PVR ఎస్2 - వరంగల్ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | CN గెలాక్సీ - ఖమ్మం |
| శ్రీదేవి - హన్మకొండ | GHR కాంప్లెక్స్ - కోదాడ | శ్రీనివాస - నర్సాపూర్ |
| శ్రీనివాస - కరీంనగర్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | భవాని 70 - కొత్తకోట |
| గీతా - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | థార్ 70 - పాల్వంచ |

**SRI VIJAYA FILMS**

మరియు మీ అభిమాన థియేటర్లలో



విద్యుత్‌కాంతుల వెలుగుల్లో మల్లన్న ఆలయ రాజగోపురం

వీఐపీ గేట్ వద్ద దర్శనానికి బారులు



ఎల్లమ్మ తల్లి

# శరణు..శరణు

5వ పేజీ తరువాయి

రాక రాత్రి వరకు కొనసాగింది. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ ఎల్ శ్రీను ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చర్యలు తీసుకున్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మల్లన్నను దర్శించుకున్నారు. స్వామి వారికి అభిషేకం జరిపి మొక్కు తీర్చుకున్నారు.

### 'ఆంధ్రజ్యోతి' కథనంతో నీటివసతి

భక్తులకు తాగునీటి వసతి కల్పించని విషయమై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితం చేసిన కథనానికి కలెక్టర్ మను చౌదరి స్పందించి ఆలయాధికారులతో పాటు మిషన్ భగీరథ అధికారులకు తగు సూచనలు చేశారు. దీంతో ఆలయాధికారులు క్యూలైన్లలో వాటర్ బాటిళ్లు అందించడంతో పాటు పరిసరాల్లో నల్లాల ద్వారా నీటిని అందించడంతో భక్తులు ఊరట చెందారు.

### మల్లన్న భక్తుల పరేషాన్

పట్నంవారాన్ని పురస్కరించుకుని భక్తులు వేలాదిగా తరలిరాగా, ఆయాశాఖల అధికారులు, ఆలయవర్గాల సమన్వయలోపంతో ఇబ్బందులుపడ్డారు. పారిశుధ్య చర్యలు చేపట్టడంలో విఫలమవడంతో ఆలయ పరిసరాలు చెత్తమయంగా మారాయి. డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయకపోవడంతో అన్నప్రసాదం ప్లేట్లు ఎక్కడపడితే అక్కడే కనిపించాయి. కోనేరు నీటిని శుద్ధి చేయకపోవడంతో నీళ్లు రంగుమారి కలుషితమైంది. పలు ప్రదేశాలలో డ్రైనేజీనీరు రోడ్డుమీద నుంచి ప్రవహించింది. అలాగే ఎవరిని పడితే వారిని వీవీఐపీ క్యూలైన్‌గుండా పంపిస్తుండటంతో గంగిరేగుచెట్టు ప్రాంగణంలోని వీవీఐపీ క్యూలైన్ వద్ద బారీగా భక్తులు బారులు తీరారు. టికెట్ తీసుకుంటేనే అనుమతిస్తామని సూచించినప్పటికీ పలువురు వాగ్వాదానికి దిగారు. తలనీలాల సమర్పణలో క్షురకులు కట్నాలపేరిట ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేశారు. కొబ్బరికాయ ధరను కొండెక్కించారు. ఒక్కటి రూ.50 చొప్పున విక్రయించారు. ఎల్లమ్మతల్లి ఆలయ ఆవరణలో భక్తులు సాక పెట్టిన కల్లు, బెల్లంపానకం, కొబ్బరికాయ నీరు మెట్లగుండా ప్రవహించడంతో భక్తులు నడవటానికి ఇబ్బందులుపడ్డారు. కల్లుసీసాలను అధిక ధరలకు విక్రయించారు. గుట్టపైన వాటర్‌ప్యాకెట్లు, చెత్తచెదారం తొలగించలేదు. పార్కింగ్ ప్రదేశాలలో నీటివసతి కల్పించకపోవడంతో సమీప వ్యవసాయ బావుల వద్ద నుంచి తెచ్చుకుని నానాతంటాలు పడ్డారు. సెల్‌ఫోన్ నెట్‌వర్క్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

### నేడు పెద్దపట్నం

ఆలయ తోటబావి ప్రాంగణంలో నేడు హైదరాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం రచించి అగ్నిగుండాలు దాటనున్నారు. ఒంటి నిండా పసుపు ధరించి భక్తులు పట్నంతొక్కి అగ్నిగుండాలలో చిందేయనున్నారు.



దర్శన క్యూలైన్‌లో భక్తులు



కోనేరులో మురుగు నీరు



ఎల్లమ్మగుట్టపై చెత్త,చెదారం

## చాముండేశ్వరీ మాతా నమోనమః



అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

- ప్రారంభమైన ఆలయ వార్షికోత్సవం
- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిలప్‌చెడ్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులో మంజీర తీరాన వెలసిన శ్రీచాముండేశ్వరి మాత 42వ వార్షికోత్సవాలు కన్నులపండుగగా కొనసాగుతున్నాయి. మొదటి రోజైన ఆదివారం అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మంజీరా నది నుంచి గంగాజలాన్ని వాయిద్యాలతో శాస్త్రోక్తంగా తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు భక్తులకు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయంలోని బ్రాహ్మి, కాళి, వైష్ణవిమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే సునితారెడ్డి అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించి, ఒడిబియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నహీం, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గమ్మకు నీరాజనం

ఏడుపాయల వనదుర్గామాత ఆలయ సన్నిధి ఆదివారం భక్తజనసందోహంగా మారింది. వారాంతపు సెలవు కావడంతో ఉమ్మడి జిల్లా వాసులతో పాటు పరిసర జిల్లాలు, జంట నగరాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

- పాపన్నపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి)

# రామాయంపేటకు మరో బైపాస్ గుబులు

- 32 ఎకరాల భూములు, పలు భవనాలకు ఎసరు
- మార్కింగ్ ఇచ్చిన హైవే అథారిటీ
- అయోమయంలో స్థానికులు

రామాయంపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మరో బైపాస్ ఏర్పాటుతో స్థానికులకు గుబులు పట్టుకున్నది. పనులు వేగవంతమై.. రామాయంపేట దాకా చేరుకున్నాయి. అంతేకాదు తాజాగా ఆదివారం హైవే అథారిటీ జంక్షన్ల వద్ద మార్కింగ్ ఇచ్చింది. దీంతో ఇక తమ భూములు లాక్కోవటం ఖరారేనని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 3 కిలోమీటర్ల మేర 32 ఎకరాల్లో వ్యవసాయ భూములు, వెంచర్లలోని ప్లాట్లు, పలు భవనాలు కూల్చివేయనున్నారు. సంగారెడ్డి-ఎల్కతుర్తి వరకు కొత్త హైవే నిర్మాణంలో భాగంగా రామాయంపేటలో బైపాస్ అనివార్యమైంది. ఇదే మండలం అక్కన్నపేటలోనూ రైల్వే ట్రాక్ అడ్డురావడంతో అక్కడ కూడా బైపాస్ ఏర్పాటవుతుంది. కాగా పట్టణంలో రెండో బైపాస్ కానుండటంతో తమ విలువైన పొలాలు కోల్పోతున్నామంటూ పట్టణంలో బాధితులు ఇటీవల రామాయంపేట బంద్‌ను నిర్వహించి, ఆందోళన సైతం చేపట్టారు. పలుమార్లు అధికారులతో ఘర్షణ పడాల్సి వచ్చింది. చివరకు ఇక్కడి మెదక్ చౌరస్తా మీదుగా వేయాలంటూ వ్యాపారులు, నిర్వాసితులు వేడుకుంటున్నారు.



జంక్షన్ ఏర్పాటయ్యే రామాయంపేట పాత హైవే

# ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ప్రణాళిక

- సిద్దిపేట జిల్లాలో ప్రారంభమైన పది ప్రత్యేక తరగతులు
- 49 రోజుల పాటు నిర్వహణ

కొండపాక, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు పదికి పది జీపీఏ పాయింట్లు సాధించడమే లక్ష్యంగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికలను రూపొందించింది. సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు వివిధ యాజమాన్యాల పాఠశాలలో సుమారు 11 వేల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాస్తున్నారు. మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ప్రణాళికను అమలు చేస్తున్నారు. శనివారం నుంచి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే చాలా పాఠశాలల్లో పదో తరగతి సిలబస్ దాదాపుగా పూర్తయింది. ఈ ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేసి, వారిని అన్ని విషయాల్లో అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులు చూస్తారు. మార్చి 19 వరకు ఈ ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. ఉదయం 8.15 నుంచి 9.15 గంటల వరకు నిర్ణయించిన సబ్జెక్టుపై ప్రాక్టీస్ పరీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 4.15 నుంచి 5.45 నిమిషాల వరకు అభ్యసనంకు కేటాయించారు. సెలవులతో సంబంధం లేకుండా ప్రతీరోజు కొనసాగుతాయి. ప్రతీ ఆది, రెండో శనివారం రోజుల్లో పరీక్షలు నిర్వహిస్తారు. ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించుటకు కృషి చేస్తారు. ఈవిధంగా విద్యార్థులను సంసిద్ధం చేసి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి చేస్తున్నారు.

### అందరూ ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం

- ఎల్లంకి శ్రీనివాసరెడ్డి, సిద్దిపేట డీఈవో

జిల్లాలోని ప్రతీ విద్యార్థి ఉత్తమ ఫలితాన్ని సాధించే దిశగా చర్యలు చేపట్టాం. 49వ రోజుల పాటు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నాం. వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలి. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని చదువులో ముందంజలో ఉండేవిధంగా కృషి చేయాలి. విద్యార్థుల స్థాయిని బట్టి గ్రూపులుగా విభజించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.



ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న ఎంఈవో సత్తయ్య

### సమ్మర్ డిమాండ్ పరిశీలనకు ఇన్‌చార్జిల నియామకం

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : సమ్మర్ విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సర్కిళ్ల వారీగా పర్యవేక్షణకు ఇన్‌చార్జీలుగా డైరెక్టర్లు, సీఈలను నియమించింది. వేసవిలో నెలకొనే విద్యుత్‌డిమాండ్‌తో పాటు క్షేత్రస్థాయిలో ఫీడర్లపై అధిక లోడ్ పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర మరమ్మతు పనుల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్నారు. సంగారెడ్డి, మేడ్చల్ సర్కిల్‌కు కె.నందకుమార్ (ప్రాజెక్ట్స్ డైరెక్టర్), సిద్దిపేట, హబ్సిగూడ సర్కిల్‌కు సాయిబాబా (కమర్షియల్ డైరెక్టర్), మెదక్ సర్కిల్‌కు బాలస్వామి (సీఈ- రూరల్‌జోన్)ను నియమించారు.

# మూడుసార్లే ఎంఎంటీఎస్ కూత

రామచంద్రాపురం టౌన్ జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : రామచంద్రాపురం నుంచి ఎంఎంటీఎస్ రైలు మూడుసార్లే కూత పెడుతుంది. ఎప్పుడు నడుస్తుందో.. ఏ వేళ వస్తుందో స్థానికులకు కూడా తెలియని పరిస్థితి నెలకొన్నది. పటాన్‌చెరు, రామచంద్రాపురం, ఐడీఏబొల్లారం, కాజిపల్లి, పాశమైలారం, రుద్రారం, సుల్తాన్‌పూర్ పారిశ్రామికవాడల్లో పనిచేస్తూ నగరం చుట్టుపక్కల కార్మికులు, ఉద్యోగస్థులు నివాసాలు ఉంటున్నారు. వారందరికీ ఉపయోగకరంగా ఉండేందుకు పటాన్‌చెరు వరకు ఉన్న రైలు పట్టాలను వినియోగించి లోకల్ రైలు నడపాలంటూ 15 ఏళ్ల క్రితం అప్పటి మెదక్ ఎంపీ విజయశాంతికి స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఆసమయంలో ఎంఎంటీఎస్ రైలును లింగంపల్లి నుంచి రామచంద్రాపురం వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. తెల్లాపూర్, బెల్ ఎంఐజీ స్టేషన్‌లతో పాటు రామచంద్రాపురంలో ఇక్రిశాట్ ఆనుకుని చివరి స్టేషన్‌ను నిర్మించారు. పదేళ్ల క్రితం అన్ని రకాల నిర్మాణ పనులు పూర్తిచేశారు. కానీ, దశాబ్దకాలంగా ప్రయాణికులకు మాత్రం పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి రావడం లేదు. ప్రారంభించలేదు అనే మాట రాకుండా ఉండేందుకు అన్నట్టుగా రైల్వేశాఖ అధికారులు రోజువారీగా తూతూమంత్రంగా ఎంఎంటీఎస్ రైలును నడుపుతున్నారు. రామచంద్రాపురం నుంచి ఫలక్‌నామా, ఘట్‌కేసర్ ప్రాంతాలకు రోజుకు మూడుసార్లు రాకపోకలు సాగిస్తోంది. ఉదయం 8.30, సాయంత్రం 4.40, 5.15 గంటలకు రైళ్లు నడుపుతున్నారు. వీటిని రోజువారీగా నిర్వహణ చేయడానికి ముగ్గురు సిబ్బందిని నియమించారు. రైలు నడుపుతున్నారన్న సమాచారం లేకపోవడంతో ప్రయాణీలు ఎక్కువగా రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అన్ని వేళలా ఎంఎంటీఎస్ రైళ్లను నడిపి, అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని కార్మికులు కోరుతున్నారు.





సిలిండర్ పేలుడు ధాటికి నేలమట్టమైన రేకుల షెడ్డు

# సిలిండర్ పేలి దివ్యాంగురాలి మృతి

కల్హేర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : దిక్కుమొక్కు లేని ఓ దివ్యాంగురాలు సిలిండర్ పేలిన ఘటనలో దుర్మరణం పాలైన ఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకున్నది. స్థానికులు, కల్హేర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌ధర్ గ్రామానికి చెందిన కంది ప్రేమల(52) దివ్యాంగురాలు. ఆమెకు ఒక కూతురు ఉంది. భర్త చాలా రోజుల క్రితమే వదిలిపెట్టగా గ్రామంలో ఉంటున్న తన సోదరుడు ఇంటికి రానివ్వడం లేదు. దీంతో గ్రామంలోనే భిక్షాటన చేసుకుంటూ ఎక్కడ పడితే అక్కడే నిద్రిస్తుండేది. చలించిన గ్రామ యువకుడు పరువు రవిందర్ స్థానిక ఎస్సీ కాలనీలో ఒక రేకుల షెడ్డు ఏర్పాటు చేయించాడు. రేకుల షెడ్డులో కరెంటు సౌకర్యం లేకపోవడంతో శనివారం సాయంత్రం కాగా, ప్రేమల దీపం వెలిగించగా అప్పటికే సిలిండర్ ఆన్‌లో ఉండి లీకేజీ అవటంతో పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది. నడవడానికి రాని ఆమె మంటల చిక్కుకుని బయటకు రాలేక నిస్సహాయురాలిగా అయిపోయింది. గ్రామస్థులు అక్కడికి చేరుకునే లోపే ప్రేమల పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. అనంతరం అంబులెన్స్‌లో మృతదేహాన్ని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆదివారం పోస్టుమార్టమ్ నిర్వహించారు. మృతురాలు కూతురు భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుచున్నట్లు కల్హేర్ ఎస్ఐ వెంకటేశం తెలిపారు.



కంది ప్రేమల(ఫైల్)

## క్రైం కార్నర్

### బైక్‌ను వెనుక నుంచి ఢీకొన్న కారు
# ఒకరి మృతి

- రోడ్డు పక్కన ఉన్న మరొకరికి తీవ్రగాయాలు



సురేష్ (ఫైల్)

చేగుంట, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : ఆగి ఉన్న బైక్‌ను వెనుక నుంచి కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన నార్సింగి శివారులోని 44వ జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకున్నది. నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహినొద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మండలం బచ్చురాజ్‌పల్లి గ్రామానికి చెందిన చిమ్మనమైన సురేష్ (30) నార్సింగి సమీపంలోని వడ్డెర కాలనీ వద్ద హైవేపై రోడ్డు పక్కన బైక్‌ను నిలిపి ఉన్నాడు. అదే సమయంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు బైక్‌ను వెనుక నుంచి ఢీకొనడంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డు పక్కనే ఉన్న జప్తిశివనూర్‌కు చెందిన మైలారం ప్రసాద్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రసాద్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సురేష్‌కు భార్య జయ సంవత్సరంలోపు బాబు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### వీసా రాలేదన్న మనస్తాపంతో
# యువకుడి ఆత్మహత్య

రామచంద్రాపురం టౌన్ జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : డిగ్రీ పూర్తిచేసిన యువకుడు విదేశాలకు వెళ్లామనుకున్న ఆశ సుదూర స్వప్నంగా మారడంతో పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రామచంద్రాపురం పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ జగన్నాథం తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి మున్సిపల్ పరిధి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో నివాసం ఉంటున్న ప్రశాంత్ (27) డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్దే ఖాళీగా ఉంటున్నారు. యూకేలో పోస్టుగ్రాడ్యుయేషన్ కోసం వీసాకు దరఖాస్తు చేశారు. ప్రాసెసింగ్‌లో ఉండగా, లండన్ వెళ్లాలనుకున్న ఆశలు మృగ్యంగా మారుతున్నాయని మథనపడ్డాడు. మరోవైపు ఇంట్లో ఆర్థిక సమస్యలు వేధిస్తున్నాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రశాంత్ ఆదివారం మధ్యాహ్నం సమయంలో మోటారుసైకిల్‌పై రామచంద్రాపురం ఇక్రిశాట్ వద్దకు వచ్చాడు. ఇక్రిశాట్ వెనుకవైపునకు వెళ్లి, రైల్వే పట్టాల పక్కనే ఆగి అన్న సాయిచంద్‌కు ఫోన్‌లో మెసేజ్ పెట్టారు. 'నన్ను క్షమించు ఇందులో తప్పు ఎవరిదీ కాదు పరిస్థితులు అర్థం కాకపోవడం వల్లే మానసికంగా ఒత్తిడికి గురయ్యాను'.. అంటూ సందేశం పంపించాడు. అన్న ఫోన్‌కు లొకేషన్‌ను షేర్ చేసి ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. లొకేషన్ ఆధారంగా అన్న సాయిచంద్ అక్కడికి చేరుకోగా అప్పటికే ప్రశాంత్ చనిపోయాడు. సాయిచంద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

### ఇంటర్ విద్యార్థిని..

పాపన్నపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఉరేసుకుని ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్‌పల్లిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం మేరకు.. పొడ్చన్‌పల్లి గ్రామానికి చెందిన అరిగే కృష్ణ కుమార్తె సింధూజ(19) మెదక్ పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతుంది. నెల రోజులుగా కాలేజీకి వెళ్లకుండా ఇంట్లో దిగులుగా ఉంటుంది. కుటుంబీకులు కళాశాలకు కచ్చితంగా వెళ్లమని చెప్పగా ఆవేశానికి గురైన సింధూజ శనివారం మధ్యాహ్నం ఇంట్లో కుటుంబీకులు ఎవరూ లేని సమయంలో ఉరేసుకుంది. కుటుంబీకులు గమనించి స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందింది. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### వడ్డెపల్లిలో యువతి..

రాయపోల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకొని ఓ యువతి మృతిచెందిన సంఘటన రాయపోల్ మండలం వడ్డెపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డెపల్లికి చెందిన అంజలి(20) రోజూ మాదిరిగానే ఆదివారం కూలీ పనికి వెళ్లింది. మధ్యాహ్నం అన్నం తినడానికి ఇంటికి వచ్చింది. ఎంతసేపైనా తిరిగి కూలి పనికి రాకపోవడంతో యజమాని ఈ విషయాన్ని ఆమె తండ్రికి ఫోన్ చేసి చెప్పాడు. దీంతో కుటుంబసభ్యులు ఇంట్లో చూడగా అంజలి ఉరేసుకొని కనిపించింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఆమె ఆత్మహత్య కారణాలు తెలియాల్సి ఉన్నది.

### బావిలో కుళ్లిన శవం లభ్యం

మనోహరాబాద్ జనవరి 19 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదంగా బావిలో కుళ్లిన శవం లభ్యమైన ఘటన మండల పరిధిలో ఆదివారం సాయత్రం చోటుచేసున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో.. కొండాపూర్ పరిశ్రమలకు వెళ్లే దారిలో పాడుబండ బావిలో గుర్తుతెలియని మృతదేహం కనిపించింది. చుట్టుపక్కల వారి సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చాలా రోజుల క్రితం బావిలో పడి ఉండటంతో మృతదేహం కుళ్లిపోయింది. పోలీసులు హత్య.. ఆత్మహత్యా.. అన్న కోణంలో విచారణ చేపట్టారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### 21 నుంచి గ్రామసభలు

మద్దూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21 నుంచి 23 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగుతాయని తహసీల్దారు ఏజే రహీం తెలిపారు. 21న మద్దూరు, 22న ధర్మారం, లద్నూరు, గాగిళ్లాపూర్, వల్లంపట్ల, మర్మాముల, నర్సాయపల్లి, 23న వంగపల్లి, సలాఖ్‌పూర్, రేబర్తి గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు.

### మాలమహానాడు నేతపై ఫిర్యాదు

మద్దూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణపై అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు సుందరగిరి భాస్కర్ మాట్లాడారు. మాలమహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మందకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

### రేషన్ కార్డుల సర్వే పరిశీలన

కొండపాక, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మండలం దుద్దెడలో జరుగుతున్న రేషన్ కార్డుల సర్వేను ఆదివారం జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, తహసీల్దార్ దిలీప్ నాయక్ పరిశీలించారు. సర్వే సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# పట్టపగలే విద్యుత్ వెలుగులు.. పట్టించుకునేవారేరీ?

- పలు గ్రామాల్లో రాత్రింబవళ్లు నిరంతరాయంగా వెలుగుతున్న వీధిలైట్లు
- వృథాగా వందలాది యూనిట్ల విద్యుత్
- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

సిద్దిపేట రూరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని వీధిలైట్ల పరిస్థితి 'అడవి గాచిన వెన్నెల' చందంగా తయారైంది. పలు గ్రామాల్లో కొన్నిచోట్ల స్తంభాలకు వీధిలైట్లు అసలే వెలగకపోగా, మరికొన్ని గ్రామాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా వెలగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ సిబ్బంది పనితీరుకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే..



లక్ష్మీదేవిపల్లిలో పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ లైట్లు

#### విద్యుత్ వృథా...

మండలంలోని 10 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 5 మధిర గ్రామాలను కలుపుకొని మొత్తం 15 గ్రామాలున్నాయి. మండలంలోని లక్ష్మీదేవిపల్లి, శేఖర్ రావుపేట గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలకు ఉన్న వీధి లైట్లు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. స్ట్రీట్ లైట్ల నిర్వహణలో ఉన్న సమస్యలను గ్రామపంచాయతీ సిబ్బంది, కార్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజల విమర్శిస్తున్నారు. పలు గ్రామాల్లో కొన్ని విద్యుత్ స్తంభాలపై గల వీధిదీపాలు రాత్రిపూట అసలే వెలగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తుంటే, మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాల వద్ద పగలు రాత్రి తేడా లేకుండా వృథాగా స్ట్రీట్ లైట్లు వెలుగుతున్నాయని మండిపడుతున్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సినవారే విద్యుత్‌ను వృథా చేయడం కంచె చేను మేసిన చందంగా పరిస్థితి తయారైందని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసలు గ్రామాల్లో నిరంతరం వెలుగుతున్న స్ట్రీట్ లైట్ల నిర్వహణ బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు.

#### సిబ్బంది నిర్లక్ష్యం..

ప్రభుత్వం 24గంటల పాటు నిరంతరం విద్యుత్ అందించడానికి రూ.వేలకోట్ల నిధులను వెచ్చిస్తున్నప్పటికీ కిందిస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నది. పలు గ్రామాల్లో స్ట్రీట్ లైట్ల కోసం ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసినప్పటికీ వాటిని నిర్వహించేవారే కరువయ్యారా అని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీలకు రూ. వేలాదిగా బిల్లులు వస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసి విద్యుత్‌ను ఆదా చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



గజ్వేల్ బస్టాండ్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ మురళి

గజ్వేల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి పిలుపునిచ్చారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లోని బస్టాండ్ వద్ద వాహనదారులకు, ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పావన్‌కుమార్‌తో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహన ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట ట్రాఫిక్ ఏఎస్‌ఐ జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ట్రాఫిక్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డు

మద్దూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం రేషన్‌కార్డులు అందించనుందని, రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రకియగా కొనసాగుతుందని తహసీల్దారు ఏజే రహీం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోకుండా ఉన్నవారు ఈ నెల 21 నుంచి నిర్వహించే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లిస్టులో పేర్లు రానివారు ఆందోళన చెందరాదన్నారు. రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

## సనాతన ధర్మ పరిరక్షణకు చట్టాలు తీసుకురావాలి



గజ్వేల్‌లో సనాతన ధర్మజాగృతి మహాసభలో మాట్లాడుతున్న వక్తలు

గజ్వేల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలని గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన సనాధర్మ జాగృతి మహాసభలో వక్తలు అభిప్రాయపడ్డారు. గజ్వేల్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఈ సభకు సనాతనశర్మ దంపతులు, వివిధ మఠాధిపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సనాతనధర్మంపై దాడులు జరుగుతున్నాయని, అన్యమత పరమైన దేశంగా మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. అన్ని హిందూ ఆలయాలపై ప్రభుత్వ పెత్తనాన్ని ఎత్తి వేయాలని, సనాతన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను చేయాలన్నారు. సభలో గజ్వేల్‌కు చెందిన హిందూ సంఘాల ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మల్లన్న దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

సిద్దిపేట రూరల్/ సిద్దిపేట టౌన్/ చిన్నకోడూరు, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మల్లన్న దేవుడి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆకాంక్షించారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గుట్టపై వెలసిన మల్లన్న ఆలయం ఉత్సవాల్లో హరీశ్‌రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇర్కోడు మల్లన్న, కొమురవెల్లి మల్లన్న ఉత్సవాలు ఒకేరోజు జరగడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో రంగనాయక సాగర్ కళకళలాడుతోందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇర్కోడు గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కృష్ణ ఆలయం, జోడీ హనుమాన్ ఆలయాలను సందర్శించారు. కార్యక్రమంలో సూడా మాజీ చూర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీహరి, మున్సిపాల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిద్దిపేట పట్టణంలో బుద్ధవిహార్ మైత్రీ సంఘం ఆధ్వర్యంలో న్యాయవాది ఉప్పర మల్లేశం ఇంటి పైభాగంలో ఏర్పాటు చేసుకున్న బుద్ధవిహార్‌ను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి కాదు ప్రపంచానికే బౌద్ధం అవసరమని, బౌద్ధంతో శాంతి నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎనగందుల శంకర్, కార్యదర్శి ముత్యాల నరసింహులు, ఉపాధ్యక్షుడు వాగమరే సునీత, శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు అనిల్‌రెడ్డి, భీమ్‌రావు, మొగులు, మన్నే సాయిబాబా, బౌద్ధ కుటుంబాలు హాజరయ్యారు. చిన్నకోడూరు మండలం మైలారం గ్రామానికి చెందిన డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్, మాజీ ఎంపీపీ నముండ్ల రామచంద్రం అనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



ఇర్కోడు గుట్టపై మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## వైద్య చికిత్స కోసం ఎల్‌వోసీ అందజేత



బాధితుడి కుటుంబసభ్యులకు ఎల్‌వోసీని అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి

చేర్యాల, జనవరి 19(ఆంధ్రజ్యోతి): చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన పిట్టల కరుణాకర్ అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్నాడు. వైద్యచికిత్స కోసం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆశ్రయించగా రూ.70వేలు విలువగల ఎల్‌వోసీని మంజూరు చేయించారు. ఈ మేరకు ఆదివారం అతడి కుటుంబసభ్యులకు మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి గదరాజు చందు తదితరులు అందజేశారు.

## కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ మోసం: బీఆర్ఎస్



సిద్దిపేట అర్బన్: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని సుడా మాజీచైర్మన్ మా రెడ్డి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు కూడా నీరు రాదని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏం మొహం పెట్టుకొని నీరు వదలడానికి వచ్చారని ఎద్దేవా చేశారు. పోటీపడి మరీ పూజలు చేస్తూ ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. కేసీఆర్, హరీశ్‌రావు కృషి వల్లే ప్రాజెక్టులు పూర్తయ్యాయని, ఈ విషయంలో కేసీఆర్, హరీశ్‌రావులను విమర్శిస్తే సహించబోమని హెచ్చరించారు. సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు నాగిరెడ్డి, ఎల్లం, యాదయ్య, యాదగిరి, మోహన్ రెడ్డి, కేతన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

● నంగునూరు: ఆచరణలో సాధ్యం గాని హామీల అమలులో కాంగ్రెస్ మాటలను ప్రజలు ఎవరూ నమ్మడం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నగోని లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోంరెడ్డి , రాగుల సారయ్య పేర్కొన్నారు. ఆదివారం నంగునూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధపు ప్రచారాలు చేసి అదే కాళేశ్వరం నీటిని రంగనాయక సాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్‌లో ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ నీటిని ఎలా విడుదల చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీ పథకాల పేరుతో అడ్డదారిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని త్వరలోనే ప్రజల చేత బుద్ధి చెప్పే రోజులు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కిష్టారెడ్డి,, వేణు, యాదగిరి, రాంరెడ్డి, ఆజీజ్, రాము, రచ్చ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గజ్వేల్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

గజ్వేల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): గజ్వేల్ పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్సెస్సీ 1998-99 బ్యాచ్ విద్యార్థులు పాతికేళ్ల తర్వాత ఒక్కచోట సమావేశమై సందడి చేశారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పరస్పర క్షేమ సమాచారాలను ఆత్మీయంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా గత స్మృతులను నెమరువేసుకున్నారు. తమకు విద్యనందించిన గురువులు నర్సింలు, ప్రసాద్, శ్రీనివాస్, సర్వేశ్వర్‌రావు, అశ్విత్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జంగం రమేశ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, గంగిశెట్టి రవిందర్, రజనీకాంత్, వెంకటేశ్, నాగేశ్, కిరణ్ కుమార్, భాగ్యలక్ష్మి, స్రవంతి, ధనలక్ష్మి, మంగమ్మ, రమాదేవి తదితరులున్నారు.

## మున్సిపల్ వాహనానికే చెత్తను అందించాలి



సిద్దిపేటలో రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించాలని సిబ్బందిని ఆదేశిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

సిద్దిపేట టౌన్, జనవరి19(ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు, వ్యాపారులు ప్రతి రోజూ చెత్త సేకరణకు వస్తున్న మున్సిపల్ వాహనానికే చెత్తను అందించాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ తెలిపారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పర్యటించారు. ముందుగా పట్టణంలోని 38వ వార్డులో కౌన్సిలర్ బ్రహ్మంతో కలిసి వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఉదయాన్నే వచ్చే మున్సిపల్ చెత్త వాహనానికి మాత్రమే అందజేయాలని, ఎవరూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని సూచించారు. అనంతరం మెదక్ రోడ్డు వైపున పారిశుధ్య పనులు పరిశీలించారు. నవోదయ మెస్ రోడ్డు వద్ద చెత్త ఉండడం గమనించి వెంటనే చెత్త తొలగించాలని, రోడ్డుపై ఉన్న ఇసుక తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీష్ ఉన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం



బహుమతులు ప్రదానం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

గజ్వేల్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములు సహజమని గజ్వేల్ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అహ్మదీపూర్‌లో గ్రామ యువత ఆధ్వర్యంలో గజ్వేల్ ఏబీసీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. టోర్నమెంట్ కోసం సహకారం అందిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌ను జీడిపల్లి రాంరెడ్డి అభినందించారు. వెంకట్రావుపేట-కుకునూరుపల్లి జట్ల మధ్య జరిగిన ఫైనల్‌లో వెంకట్రావుపేట జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అనంతరం విన్నర్, రన్నర్ జట్లకు ట్రోఫీతో పాటు నగదు పురస్కారం అందించారు. కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రవి, నాగరాజు, రాజ్‌కుమార్, కరుణాకర్, డప్పు ప్రశాంత్, పోతరావు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం ప్రచార జీపు జాత ప్రారంభం



సీపీఎం ప్రచార జీపు జాతను ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాగర్

సిద్దిపేట అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు జరుగనున్న సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తీగల సాగర్ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీపీఎం రాష్ట్ర మహాసభల గురించి ప్రచార జాతను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహిరంగ సభకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకారత్, కామ్రేడ్ రాఘవులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై లోతైన చర్చి జరిపి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. వాటికనుగుణంగానే రాబోయే కాలంలో పోరాటాలు ఉంటాయని తెలిపారు కార్యక్రమంలో సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట మావో, బద్దిపడే కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, బండ కింద అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, సింగిరెడ్డి నవీన, అమ్ముల బాల నర్సయ్య, జాలిగాపు శిరీష, దాసరి ప్రశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో గ్రామస్థులు

### కిష్టంపేటలో ఉచిత మెగావైద్యశిబిరం

చేర్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామంలో బీఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొంగు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగావైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 500మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరంలో కంటివైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, పిల్లల స్పెషలిస్ట్, ఎముకలు, నరాల వైద్యనిపుణులు వైద్యపరీక్షలు నిర్వహించారు. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మండలంలోని 11గ్రామాల్లో వైద్యశిబిరాలు చేపట్టనున్నామని తెలిపారు.

### రామకృష్ణారెడ్డికి పీహెచ్‌డీ పట్టా

చేర్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): చేర్యాల మండలం కొత్తదొమ్మాట గ్రామానికి చెందిన కర్క రామకృష్ణారెడ్డి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. రిఫైనింగ్ ప్రొఫెషనల్ రైటింగ్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ త్రూ టాస్క్‌బెస్డ్ అప్రోచ్ అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి ఇటీవల గుంటూరు కేఎల్ యూనివర్సిటీ అధికారులకు అందించారు. దీంతో యూనివర్సిటీ ఆంగ్లవిభాగ ఆచార్యులు ఆయనకు పట్టా ప్రదానం చేశారు.

# నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యం



దౌల్తాబాద్‌లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

దౌల్తాబాద్/రాయపోల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): పదవి ఉన్నా.. లేకున్నా నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సేవ చేస్తానని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఆదివారం దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో వేర్వేరుగా నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన నిరుపేదలకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన శాంతిలాలుజైన్, చంపాలాల్ జైన్, ఉత్తమ్ జైన్, దూదారం దేవాసీ, రాజ్‌కుమార్ యాదవ్ తదితర దాతల సౌజన్యంతో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 300ల మంది పేదలకు రగ్గులు అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ.. దాతల సేవానిరతిని కొనియాడారు. ఇక మీదట నేను ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయను.. కానీ రాజకీయాల్లో ఉండి నిరంతరం ప్రజాసేవ చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు. నిరుపేద కుటుంబాలకు సేవచేయడం తన అదృష్టంగా భావిస్తాన్నారు. త్వరలోనే అన్ని మండలాలకు ఫ్రీజర్లు పంపిణీ చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రహీమోద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండారు దేవేందర్, మాజీ సర్పంచ్‌లు చిత్తారిగౌడ్, అప్పావారి శ్రీనివాస్, యాదగిరి, శివ,చంద్రమౌళిగౌడ్, ప్రకాష్, బీఆర్ఎస్ రాయపోల్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, సీనియర్ నాయకుడు, సికిందర్, నాయకులు మల్లారెడ్డి, యాదగిరి, రాజిరెడ్డి, మంజూరు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల చరిత్రను ముందు తరాలకు తెలియజేయాలి

● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



యూఎస్ఎఫ్ఐ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర

గజ్వేల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మహనీయుల చరిత్రను ముందు తరాలకు తెలియజెప్పాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు మహనీయుల చరిత్రను ముందుకు తీసుకువెళ్లడంలో ఎప్పుడూ ముందుండాలన్నారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని పటిష్ట పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థి సంఘాలు వైద్య ఆరోగ్యశాఖకు మద్దతుగా నిలవాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి, ప్రధాన కార్యదర్శి మాదం తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోత్ రాజేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మణికంట, కోటేశ్ తదితరులున్నారు.

## సికింద్లాపూర్‌లో లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాలు షురూ



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం సికింద్లాపూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానపూజారి ధనుంజయశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. మొదటి వారం సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు కోనేరులో స్నానాలు ఆచరించి కొండపైకి కాలినడకన వెళ్లి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో శశిధర్ గుప్తా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ హరికృష్ణ, మన్సూర్, రమణ గౌడ్, హనుమంత్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.